నేటినుంచి ఈసెట్ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో బిటెక్, బిఇ, బి ఫార్మసీ, బిఎస్సీ మ్యాథమెటిక్స్ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరంలో లాటరల్ ఎంట్రీ ద్వారా 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల కోసం నిర్వహించిన ఈసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా మంగళవారం నుంచి ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం కానుంది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఈసెట్ ప్రవేశాల కన్వీనర్ ఎ శ్రీదేవసేన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం వరకు ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం అందుబాటులో ఉంటుందనీ, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలని తెలిపారు. ఇప్పటి వరకు 8,647 మంది ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్ బుక్ చేసుకున్నారని వివరించారు. ఈనెల 19 వరకు ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని తెలిపారు. మంగళవారం నుంచి ఈనెల 21 వరకు వెబ్ఆప్షన్లు నమోదు చేసేందుకు అవకాశముంటుందని పేర్కొన్నారు. ఈనెల 25న తొలివిడత సీట్లు కేటాయిస్తామని వివరించారు. పూర్తి వివరాలకు https://tgecet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

వైద్య కళాశాలల పరిశీలనకు కమిటీ

- మూడేళ్లలో పూర్తి స్థాయి వసతులతో కల్పించాలి
- నర్సింగ్ కళాశాలల్లో ఆప్షనల్‌గా జపనీస్
- ప్రతి నెల వైద్యారోగ్య, విద్యా శాఖలపై సమీక్ష : సిఎం రేవంత్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి అక్కడి అవసరాలు, వాటికి అవసరమయ్యే నిధులు, తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు, ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని సిఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఐసిసిసిలో సోమవారం ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసి) రాష్ట్రంలోని వైద్య

కళాశాలలకు సంబంధించి లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆస్పత్రుల్లో పడకల పెంపు, ఆయా కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీపై సమగ్ర నివేదిక రూపొందించాలని అధికారులను సిఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని సిఎం తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలుంటే వెంటనే తెలియజేయాలని, కేంద్ర మంత్రి నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని సిఎం పేర్కొన్నారు.

నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ (జపాన్ భాష)ను ఒక ఆప్షనల్‌గా నేర్పించాలని, జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉందని సిఎం తెలిపారు. ఈ విషయంలో మనకు మద్దతిచ్చేందుకు జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిఎం వెల్లడించారు. ఆస్పత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆస్పత్రుల సమయాల పర్యవేక్షణకు ఒక యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని సిఎం అధికారులకు సూచించారు. విద్య, వైద్య రంగాలు ఎంతో కీలకమని, ప్రతి నెలా మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సమీక్షలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టీనా జడ్ చోంగ్తూ, వైద్యవిద్య సంచాలకులు డాక్టర్ నరేందర్ కుమార్ పాల్గొన్నారు.

ఎస్‌సీ, ఎస్‌టి బెస్ట్ ఎవైలబుల్ స్కూళ్ల బకాయిలు విడుదల చేయాలి

- తెలంగాణ గిరిజన సంఘం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎస్సి, ఎస్టి బెస్ట్ ఎవైలబుల్ స్కూళ్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎం ధర్మానాయక్, ఆర్ శ్రీరాంనాయక్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దళిత, గిరిజన పేద పిల్లలు ప్రయివేటు పాఠశాలల్లో ఉచితంగా చదివేందుకు గత 35 ఏండ్ల క్రితం ప్రవేశపెట్టిన బెస్ట్ ఎవైలబుల్ పథకం నిరాటంకంగా కొనసాగుతూ వస్తున్నదని పేర్కొన్నారు.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL CUM-CHIEF JUDGE, CITY SMALL CAUSES COURT: CITY CIVIL COURT AT :: HYDERABAD.
O. P. No. 706 of 2023

BETWEEN:
Kameshwar Matho ....Petitioner
AND
N.Srikanth & Others. ...Respondents

To:
1. N. Srikanth, S/o N.Venugopal Rao, aged about: 33 years, occ: Driver, R/o Flat No. 501, Ramakrishnapuram, Neredmet, Medchal-Malkajgir District. ...Respondent No.1
2. Saroj Das, S/o Pagala Das, Aged about: 43 years, occ: Not known, R/o H.No. 3-7-394/5, Navajeedvan Nagar, Near Church, Balanagagar, Hyd-480 001 ...Respondent No.2

Take notice that the Petitioner has filed the above case against you and your Insurer for grant of compensation and the same stand posted for your appearance on **1-07-2025** at 10.30 AM in the above said Court, either in person or through an advocate, failing which the matter will be heard and decided ex-parte.

(BY ORDERS OF THE COURT)
A.SATYANARAYANA
Advocate,
Kachiguda, Hyderabad
Cell:9440061524

కరీంనగర్ కలెక్టర్‌కు సిఎం అభినందనలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎండోస్కోపీ నేసల్ సర్జరీని ప్రభుత్వాస్పత్రిలో చేయించుకున్న కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ మేరకు సోమవారం ఆయన ట్వీట్ చేశారు. ఆమె ప్రభుత్వాస్పత్రులపై నమ్మకాన్ని పెంచారని ప్రశంసించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆధునిక సదుపాయాలు, అనుభవం ఉన్న వైద్యులు, సేవా దృక్పథం ఉన్న సిబ్బంది ఉన్నారని సిఎం తెలిపారు. సర్కారు దవాఖానలో నాణ్యమైన వైద్య సేవలు అందుతాయన్న నమ్మకం మాత్రమే ఇప్పుడు కావాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న అఖిలపక్ష నాయకులు

ఒసి పనులను అడ్డుకున్న అఖిలపక్షం

- భారీగా మోహరించిన పోలీసు, సింగరేణి అధికారులు
- సమస్యలు పరిష్కరించాకనే పనులు చేపట్టాలని డిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సమస్యలు పరిష్కరించాకనే పనులు చేపట్టాలంటూ ఒసి పనులను సోమవారం అఖిలపక్షం నేతలు అడ్డుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలో జెకె ఒసి విస్తరణ కోసం సింగరేణి అధికారులు పూసపల్లి అడివి, పొలాల్లో డోజర్‌తో పనులు చేస్తున్నారు. విషయం తెలుసుకుని అక్కడికి చేరుకున్న సాగుదారులు అఖిలపక్షం నాయకులకు చెప్పారు. వెంటనే అఖిలపక్షం నాయకులు పని ప్రదేశానికి చేరుకున్నారు. అప్పటికే సింగరేణి ఎస్ఓటు జిఎం రామస్వామి, ప్రాజెక్ట్ అధికారి, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ఇల్లందు ఎస్ఐ హసీనా వారి పోలీస్ సిబ్బంది, ఎస్అండ్‌పిసి సెక్యూరిటీ సిబ్బంది, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కామేశ్వరరావు భారీ స్థాయిలో మోహరించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ.. నిర్వాసితులకు 2013 చట్ట ప్రకారం పరిహారం చెల్లించాలని, సింగరేణి క్వార్టర్లలో నివసిస్తున్న వారికే అప్పగించాలని అన్నారు. ఓసీ ప్రభావిత ప్రాంతాల్లో తాగు నీరు, పారిశుధ్యం, రోడ్లు, డ్రయినేజీ పనులు, ఇందిరమ్మ ఇళ్లు సింగరేణి సంస్థ ద్వారానే నిర్మించాలని కోరారు. నిర్వాసితులకు ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధిని కూడా సింగరేణి సంస్థ మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పై సమస్యలు పరిష్కరించకుండా ఒసి పనులను సాగనివ్వబోమని హెచ్చరించారు. డోజర్ ఎదుట నిలబడి నిరసన తెలిపారు. దాంతో సింగరేణి అధికారులు, పోలీస్, రెవెన్యూ అధికారులు వెను తిరిగి వెళ్లారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు అబ్దుల్ నబి, పూనెం సురేందర్, మంచాల వెంకటేశ్వర్లు, వెన్నంపల్లి శ్రీనివాస్, హరికృష్ణ, దనసరి రాజు, తాండ్ర నాగరాజు, సదరం మహేష్, చందవత్ రమేష్, గుళ్ళ మొగిలి, గుళ్ల సదయ్య, లాలు, సత్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిహెచ్‌డబ్ల్యు(ఎఫ్) పరీక్షా ఫలితాలు విడుదల చేయాలి

- ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్

ధర్నా చేస్తున్న ఎఎన్ఎంలు, ఎఐటియుసి నాయకులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎంపిహెచ్‌డబ్ల్యు (ఎఫ్) పోస్టుల కోసం నిర్వహించిన పరీక్షా ఫలితాలను వెంటనే విడుదల చేయాలని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్ డిమాండ్ చేశారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో రెండో ఎఎన్ఎంలు సోమవారం హైదరాబాద్‌లోని కోఠి మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ (ఎంహెచ్ఎస్ఆర్‌బి) కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోటీ పరీక్షలు రాసిన తరువాత సంవత్సరాల తరబడి ఫలితాలు వెల్లడించడంలో ఆలస్యం ఎందుకని ప్రశ్నించారు. కంప్యూటర్ టెక్నాలజీ పెరిగిన ప్రస్తుత రోజుల్లో ఫలితాలు వెల్లడించడంలో జాప్యం జరుగుతుందంటే లోపం ఎవరి వద్దనుందో గ్రహించాలన్నారు. ఒకవైపు సిఎం రేవంత్‌రెడ్డి రూ. 65 వేల ఉద్యోగాలు నింపామని, మరో రూ. 35 వేలు నింపుతామని ప్రతి సమావేశంలోనూ చెబుతున్నారని, కానీ అత్యంత కీలకమైన వైద్య రంగానికి సంబంధించిన ఉద్యోగాలు నింపే ప్రక్రియ మాత్రం ముందుకు సాగటం లేదని అన్నారు. గతంలో కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు టిపిఎస్‌సి 2018లో ఎఎన్ఎంలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఆ ఏడాదే పరీక్షలు నిర్వహించి ఫలితాలు మాత్రం 2022 చివరి నెలలో విడుదల చేశారన్నారు. ఇప్పుడూ అదే పరిస్థితి ఉందని ఉద్యోగార్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. వెంటనే ఎంపిహెచ్‌డబ్ల్యు (ఎఫ్) పరీక్షా ఫలితాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ మాట్లాడుతూ.. పరీక్షా ఫలితాలను వెల్లడించడంలో ఆలస్యం జరిగితే 50 సంవత్సరాలు పైబడిన కాంట్రాక్టు ఎఎన్ఎంలు తమ అమూల్యమైన సర్వీసును కోల్పోయే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫలితాలను విడుదల చేయాలన్నారు. అలాగే గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం.. ఉద్యోగానికి ఎంపిక కాని రెండో ఎఎన్ఎంలకు వంద శాతం గ్రాస్ శాలరీతోపాటు రూ.పది లక్షల హెల్త్, రూ.పది లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చేయించి ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రీ మెన్ కమిటీ రిపోర్ట్‌ను వెల్లడించాలన్నారు. లేని పక్షంలో ఎఐటియుసి ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఎంహెచ్ఎస్ఆర్‌బీ మెంబర్ సెక్రటరీ ఎస్ గోపికాంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, రెండో ఎఎన్ఎంల సంఘం (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షురాలు బోయిని శ్యామల, రాష్ట్ర కార్యదర్శులు పి జయమ్మ, తన్వీర్ సుల్తానా, సంధ్యారాణి గీత, రాష్ట్ర ఉపాధ్యక్షులు లత, గోపమ్మ, కృష్ణవేణి, అలేఖ్య, రాజేశ్వరిరెడ్డి, తంబారపు జయమ్మ, నాగ శేషమ్మ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE XXV th ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
I.A No. 979 of 2024 IN O.S. No. 629 of 2019

Between:-
Nellutla Yadaiah and others ...Petitioners/Plaintiffs
AND
Addagutta Co-Operative Housing Society Limited and others ...Respondents/Defendants

To
1. Addagutta Co-Operative Housing Society Limited, Rep., by its President B. Damoder S/o. B. Chinnaiah, R/o. H.No. 3-4-132/1, Barkathpura, Hyderabad. **(Respondent No.1)**
2. P. Srikanth Reddy S/o. P. Sudershan Reddy, R/o. H.No. 8-5-210/76 & 77, Shiva Enclave, Old Bowenpally, Secunderabad, Hyderabad **(Respondent No.3)**

Please take notice that the above named Petitioners filed I.A.No. : 979/2024 in O.S.No. 629/2019 under Order XXII Rule 4 of CPC R/w. Rule 28 of CRP and that the said IA.No.979/2024 is posted on 04-07-2025 at 10.30. A.M. in the above Court. That if you failed to appear on the above date, the matter will be heard and decided on merits in your absence.

// BY ORDERS OF THE COURT //
MOHD SHAMSH ALAM KHAN
ADVOCATE
H.No. 3-5-797/G8/B-Block, Renuka Shakthi Apartment, Kinkothi, Hyderabad-500029.

ఆపరేషన్ కగార్‌ను ఆపాలంటూ నేడు హైదరాబాద్‌లో మహాధర్నా

- శాంతి చర్చల కమిటీ, వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహణ
- కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు సహా పలువురు ప్రముఖుల హాజరు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆపరేషన్ కగార్‌ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తక్షణమే ఆపాలని, కాల్పుల విరమణను ప్రకటించాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ శాంతి చర్చల కమిటీ, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఉన్న ధర్నాచౌక్‌లో మహాధర్నా జరగనుంది. మంగళవారం ఉదయం 11.30 గంటలకు ఈ ధర్నా ప్రారంభమవుతుంది. జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ జి హరగోపాల్, కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి అధ్యక్షత వహిస్తారు. ఈ ధర్నాలో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి హరీశ్‌రావు, టిజెఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కోదండరామ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి కె నారాయణ, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపి తమ్మినేని వీరభద్రం, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు కెజి రామచందర్, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రాజా, ఆర్ఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, ఎస్‌యుసిఐ(సి) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మురహరి, ఫార్వర్డ్‌బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి సురేందర్‌రెడ్డి, విసికె నాయకులు జిలకర శ్రీనివాస్‌తోపాటు ఆప్ నాయకులు మాట్లాడతారు. వారిలో ప్రముఖ పత్రికా సంపాదకులు కె శ్రీనివాస్, కె రామచంద్రమూర్తి, సినీనటుడు ఆర్ నారాయణమూర్తి, ఆలిండియా నాయకులు ఎంఎఫ్ గోపీనాథ్, సిఎస్‌సి అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, అరుణోదయ నాయకులు విమలక్క, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య తదితరులు హాజరై ప్రసంగిస్తారు.

BEFORE THE HON`BLE DEPTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ELURU, ELURU DIST
I.A.No. 01/2024 in A.A.C.F.No. 62/2021

Between:
Margadarsi Chit Fund (P) Limited, Eluru Br .....Petitioner/Disputant
And
Bollineni Padmini And Others .....Respondents/Opponents

Op7: Gulli Stephen, S/o Samuel, Hindu, Male, a/a 47 Years. Director Varrahull Foods Pvt Ltd: 1st Floor, Hema Durga Plaza, Allwin `X` Road, Miyapur, Hyderabad, R/o H. No: 5-125/1, P.No: 46/B, Behind Chenna Reddy Hospital, Chanda Nagar, Hyderabad.

పై నెంబరు దావాలో వాదికి రావలసిన బాకీ రాబట్టుకునేందుకు గాను, మీ పై దావా దాఖలు చేసియున్నారు. పై దావాలో మీరు అపోనెంట్స్ అయి ఉన్నారు. మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.24-06-2025 న తేదికి** వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో సదరు దావా మీకు పరోక్షంగా తీర్మానించబడును.

ఫోర్ మెన్/బ్రాంచ్ మేనేజర్
డిస్ప్యూటెంట్ కంపెనీ, ఏలూరు, ఏలూరు జిల్లా

1న బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం, రథోత్సవం

- మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న బోనాలను, బల్కంపేట కల్యాణోత్సవం, రథోత్సవం వైభవోపేతంగా జరపాలని రవాణా, బిసి సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఉత్సవాల ఏర్పాట్లపై పోలీస్, రెవెన్యూ, ఆర్అండ్‌బి, ఎండోమెంట్ వివిధ శాఖల అధికారులతో శాఖల వారీగా బల్కంపేట శ్రీఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో ఆయన సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జులై 1న శ్రీఎల్లమ్మ కల్యాణం, రథోత్సవం తదితర కార్యక్రమాలపై అధికారులు అప్రమత్తంగా ఉండి జనానికి ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. గర్భిణీ, చిన్నపిల్లలు, మహిళలకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. గత సంవత్సరం బారికేడ్లు, లైన్‌లలో ఇబ్బందులు తలెత్తాయని, ఈసారి అలాంటి తప్పులు జరగకుండా సీసీ కెమెరాలతో నిరంతర భద్రత పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శానిటేషన్ కోసం అదనంగా ప్రత్యేక సిబ్బందిని, మొబైల్ టాయిలెట్స్, మెయిన్ రోడ్డుపై లైటింగ్ డెకరేట్, పెద్ద లైట్స్ ఏర్పాటు చేయాలని, ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉచిత ప్యూరిఫైడ్ మంచినీటి సరఫరా, అదనంగా వాటర్ ట్యాంకర్ల ఏర్పాటు, హెల్త్ క్యాంప్‌లు, అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. నిరంతర లైవ్ సరఫరా, పబ్లిక్ అనౌన్స్‌మెంట్, స్క్రీన్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్, రెవెన్యూ ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని అమ్మవారి కల్యాణ మహోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. సమాచార శాఖ, పోలీస్, రెవెన్యూ, జీహెచ్ఎంసీ, దేవాదాయ శాఖ అధికారులు కంట్రోల్ రూమ్ నుంచి మానిటరింగ్ చేయాలని తెలిపారు. గత సంవత్సరం గుడి లోపల అభిషేకం సమయంలో సందర్శకులను ఆపడం వల్ల కొంత తోపులాట జరిగిందని, ఈసారి అలాంటి పరిస్థితి రావద్దు.. జనాన్ని అనుమతివ్వాలన్నారు. డిజె సౌండ్ ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుందని, ఇబ్బందులు లేనంత వరకు సౌండ్ పెట్టుకొని ఆట పాట నృత్యం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, అడిషనల్ సిపి విక్రమ్ సింగ్ మాన్, జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్‌రావు, కార్పొరేటర్ సరళ, పోలీస్, రెవిన్యూ, ఆర్అండ్‌బీ, ఎండోమెంట్, ఎలక్ట్రిసిటీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రియాంక

ఐ అండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ ప్రియాంక

- బాధ్యతల స్వీకరణ

హైదరాబాద్ బ్యూరో : సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్‌గా సి. హెచ్. ప్రియాంక సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు స్పెషల్ కమిషనర్‌గా ఉన్న డా హరీష్‌ను తెలంగాణ జెన్‌కో ఎండిగా బదిలీచేసి మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ డిప్యూటీ సెక్రటరీగా ఉన్న సిహెచ్ ప్రియాంకను సమాచార శాఖ స్పెషల్ కమీషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సోమవారం సచివాలయంలో డా, హరీష్ నుంచి ప్రభుత్వ సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ సెక్రటరీగా, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్‌తోపాటు తెలంగాణా ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి గా బాధ్యతలు స్వీకరించారు. స్పెషల్ కమీషనర్‌గా బాధ్యతల స్వీకరణ అనంతరం ప్రియాంకకు సమాచార శాఖ, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్, మీడియా అకాడమీ అధికారులు అభినందనలు తెలిపారు. అదేవిధంగా జెన్కో ఎండిగా వెళ్లిన డా. హరీష్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. సమాచార శాఖ కార్యక్రమాలు, పనితీరుపై అధికారులతో సమాచార శాఖ కమిషనర్ సమీక్షించారు

IN THE COURT OF THE HON'BLE XXV th ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
I.A.No. 1195 of 2024 IN I.A.No. 766 of 2019 IN O.S.No. 629 of 2019

Between:-
Nellutla Yadaiah and others ...Petitioners/Plaintiffs
AND
Addagutta Co-Operative Housing Society Limited and others ...Respondents/Defendants

To
1. Addagutta Co-Operative Housing Society Limited, Rep., by its President B. Damoder S/o. B. Chinnaiah, R/o. H.No. 3-4-132/1, Barkathpura, Hyderabad. **(Respondent No.1)**
2. P. Srikanth Reddy S/o. P. Sudershan Reddy, R/o. H.No. 8-5-210/76 & 77, Shiva Enclave, Old Bowenpally, Secunderabad, Hyderabad **(Respondent No.3)**

Please take notice that the above named Petitioners filed I.A.No. 1195/2024 in IA.No. 766/2019 in O.S.No. 629/2019 under Order XXII Rule 4 of CPC R/w. Rule 28 of CRP and that the said IA.No. 1195/2024 is posted on 04-07-2025 at 10.30. A.M. in the above Court. That if you failed to appear on the above date, the matter will be heard and decided on merits in your absence.

// BY ORDERS OF THE COURT //
MOHD SHAMSH ALAM KHAN
ADVOCATE
H.No. 3-5-797/G8/B-Block, Renuka Shakthi Apartment, Kinkothi, Hyderabad-500029.

BEFORE THE HON`BLE DEPTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ELURU, ELURU DIST
A.A.C.F.No. 62/2021

Between:
Margadarsi Chit Fund (P) Limited, Eluru Br .....Petitioner/Disputant
And
Bollineni Padmini And Others .....Respondents/Opponents

Op3: Medhi Raj Kumar, S/o. M. Pradip, Hindu, Male, a/a 37 Years, Business partner: M/s The Brew Cafe, Road No: 10, Jubilee Hills, Hyderabad, R/o D.No: 8-2-603/30/8/A, Road No: 10, Banjara Hills, Hyderabad.

Op4: Kanaparthi Lavanya, W/o Alapati Murali, Hindu, Female, a/a 46 Years. Occ : SCRUM Master Agile Coach: Optum G.S. (IND) Pvt Ltd: Madhapur, Hyderabad, R/o Flat No. 301, Rock Fort Apartment, Pragathi Nagar, Opp: J.N.T.U, Kukatpally, Hyderabad.

పై నెంబరు దావాలో వాదికి రావలసిన బాకీ రాబట్టుకునేందుకు గాను, మీ పై దావా దాఖలు చేసియున్నారు. పై దావాలో మీరు అపోనెంట్స్ అయి ఉన్నారు. మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.24-06-2025 న తేదికి** వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో సదరు దావా మీకు పరోక్షంగా తీర్మానించబడును.

ఫోర్ మెన్/బ్రాంచ్ మేనేజర్
డిస్ప్యూటెంట్ కంపెనీ, ఏలూరు, ఏలూరు జిల్లా

అలా మాట్లాడితే ఎలా?

- మంత్రి పొంగులేటిపై పిసిసి చీఫ్ సీరియస్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

స్థానిక సంస్థల ఎన్నికలపై సమాచార, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి చేసిన ప్రకటనపై టిపిసిసి అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ సీరియస్ అయ్యారు. రిజర్వేషన్ల అంశంతో ముడిపడి ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొంగులేటి చేయడాన్ని ఆయన తప్పుపట్టినట్టు సమాచారం. క్యాబినెట్‌లో చర్చించాల్సిన అంశాలను ముందుగానే మాట్లాడటం, అందులోనూ ఇతర మంత్రికి చెందిన శాఖ అంశంపై వేరొకరు మాట్లాడ్డం ఏంటని మహేశ్‌కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు గాంధీభవన్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది. కోర్టు పరిధిలో ఉన్న అంశాలపై మంత్రులు మాట్లాడేటప్పుడు అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించార్న పార్టీతో సంప్రదించకుండా అలాంటి ప్రకటనలు చేయొద్దని సూచించారు. మంత్రులు వారి శాఖల పరిధిలోని అంశాలను మాత్రమే మాట్లాడాలనీ సున్నిత అంశాలను, కోర్టు పరిధిలోని అంశాలను మాట్లాడేప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బిసి సంఘాల డిమాండ్, కామారెడ్డి డిక్లరేషన్ చెత్తబుట్టలో పడేసినట్టేనని ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి విమర్శలు రావడానికి పొంగులేటి ప్రకటన దారి తీసిందని పార్టీలో పిసిసి నేత దృష్టికి కొంత మంది నాయకులు తీసుకెళ్లినట్టు తెలిసింది.

స్కిల్ యూనివర్సిటీ అభివృద్ధికి సహకరించండి

- కేంద్ర మంత్రి జయంత్ చౌదరికి శ్రీధర్ బాబు విజ్ఞప్తి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరిని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. సోమవారం మినిస్ట్రీఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ (గవర్నమెంట్ ఆఫ్ ఇండియా), డిప్టారెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్(తెలంగాణ) సంయుక్తంగా బషీర్‌బాగ్ లోని పీజీ లా కళాశాలలో ఏర్పాటు చేసిన "మెగా జాబ్‌లోన్ మేళా"ను కేంద్రమంత్రితో కలిసి ఆయన ప్రారంభించారు. తెలంగాణను "స్కిల్ కేపిటల్ ఆఫ్ ది గ్లోబల్"గా మార్చాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్టు శ్రీధర్‌బాబు తెలిపారు. ఇంజినీరింగ్ పట్టభద్రుల్లో చాలా మందికి తగిన నైపుణ్యం ఉండటం లేదని చెప్పారు. "నైపుణ్యాభివృద్ధిలో పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తున్నాం. వారి సహకారంతోనే స్కిల్ యూనివర్సిటీలో కోర్సులకు రూపకల్పన చేస్తున్నాం. ఇక్కడ శిక్షణ తీసుకున్న యువతలో 80 శాతం మందికి ఉద్యోగాలు లభించాయి" అని వివరించారు. "మీలో ఎంతో ప్రతిభ ఉంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మీరు మారాలి. టెక్నాలజీ సాయంతో కొత్త నైపుణ్యాలను నేర్చుకునేందుకు ప్రయత్నించండి. ఓటమికి నిరుత్సాహం చెందకుండా ప్రయత్నం చేస్తూనే ఉండండి. తప్పకుండా మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారు" అని యువతకు సూచించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని సందర్శించాలని కేంద్ర మంత్రిని శ్రీధర్‌బాబు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపి ఆర్ కృష్ణయ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ అనిల్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమెరికాలో తెలంగాణ వాసులకు అండగా నిలువాలి

- న్యాయ నిపుణులకు చిన్నారెడ్డి సూచన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ట్రంప్ నిర్ణయాలతో అమెరికాలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ విద్యార్థులు, ఎన్ఆర్ఐలకు న్యాయపరంగా అండగా నిలవాలని అక్కడ ఉండే న్యాయ నిపుణులకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి సూచించారు. సోమవారం ప్రజాభవన్‌లో టిపిసిసి ప్రవాసీ విభాగం కన్వీనర్ బొజ్జ అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అమెరికా న్యాయ శాఖ అటార్నీలు జోషువా డాల్రైంపుల్, యహ్వ తాబిట్, సోమిరెడ్డి సంతోశ్‌రెడ్డి, విజయ్ ఎల్లారెడ్డితో కూడిన న్యాయ నిపుణుల బృందం చిన్నారెడ్డితో భేటీ అయ్యింది. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ అమెరికాలో ఉంటున్న వారితోపాటు ఉన్నత విద్యాభ్యాసం కోసం వెళ్లిన విద్యార్థులు కూడా తీవ్ర భయాందోళనలతో ఉన్నారని అన్నారు. వారికి ఇమ్మిగ్రేషన్, వీసాలు, ఉద్యోగ అభద్రత, కార్పొరేట్ లీగల్, తదితర అంశాల్లో సపోర్ట్ అందించాలని వారిని కోరారు. అంతర్జాతీయ స్థాయిలో న్యాయ సేవలు అందించే అమెరికా సంస్థ తెలంగాణలో తమ సేవలను ప్రారంభించడం రాష్ట్ర వాసులకు భరోసానిస్తుందన్నారు. ప్రవాస భారతీయుల వీసా సమస్యలపై, అమెరికాలో వ్యాపారం చేయదలచిన సంస్థలకు న్యాయ సహాయం, లిటిగేషన్ సేవలు, విద్యార్థులకు యూఎస్ శిక్షణ అవకాశాలు, వంటివన్నీ హైదరాబాద్ నుంచే నిర్వహించేందుకు సోమిరెడ్డి లా గ్రూప్ సీఈవో సంతోశ్‌రెడ్డి ముందుకు రావడం హర్షణీయమన్నారు. తెలంగాణను గ్లోబల్ లీగల్, టెక్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ఇది ఒక గొప్ప అడుగు అని చెప్పారు.

చెట్టును ఢీ కొట్టిన కారు

- ఇద్దరు మృతి.. ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని బీర్సాయిపేట్ గండి అటవీ ప్రాంతంలో సోమవారం ఉదయం కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందారు. 108 అంబులెన్స్ ఇఎంటి జాన్, పైలెట్ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ పట్టణంలోని రిక్షా కాలనీకి చెందిన వారు బెల్లంపల్లి నుంచి కారులో ఆదిలాబాద్ వైపు వస్తుండగా బిర్సాయిపేట్ గండి మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొంది.

ఈ ఘటనలో ఈర్ల షహరిష్ (16), గంట విజయ (50) కారులోనే మృతి చెందారు. గాయపడిన ఆద్య పరిస్థితి విషమంగా ఉండటంతో ఉట్నూర్ ఆస్పత్రికి 108లో తరలించారు. ప్రథమ చికిత్స చేసి ఆదిలాబాద్ రిమ్స్‌కు తీసుకెళ్లారు. సుచరిత, రాజులకు స్వల్ప గాయాలయ్యాయి. వారిని ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు ఆత్రం సుగుణ, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఆత్రం భుజంగరావు, కాంగ్రెస్ ఎస్‌టి సెల్ రాష్ట్ర నాయకులు సునీల్ జాదవ్ పరామర్శించారు.

అరెస్ట్ కోసం కెటిఆర్ ఓవర్ యాక్టింగ్

- ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఫార్ములా ఈ రేస్ కేసులో అరెస్టు కావాలని కోరుకుంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓవర్ యాక్టింగ్ చేస్తున్నారని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. భరత్ అను నేను సినిమాలోని హీరో మహేశ్ బాబు డైలాగులను కాపీ కొడుతూ తాను కూడా మహేశ్ బాబులాగా ఫీల్ అవుతున్నారని తెలిపారు. జైలుకు వెళితే సీఎం అవుతారనే ట్రెండ్‌ను కేటీఆర్ బలంగా నమ్ముతున్నారని చెప్పారు. కెటిఆర్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డందుకే విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. గతంలో కెటిఆర్ ఎప్పుడు జైలుకెళ్లారని ప్రశ్నించారు. కేసులో కీలకమైన ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్ ఎక్కడున్నారో తెలియని పరిస్థితి ఉందన్నారు. కెటిఆర్ ప్లాన్‌తోనే ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడు ప్రభాకర్‌రావు అమెరికాలో దాక్కున్నారని చెప్పారు. కెటిఆర్ మిత్రుడు కేదార్ విదేశాల్లో చనిపోయారని గుర్తుచేశారు.

ఆదివాసీ గుడిసెలపై ఫారెస్ట్ అధికారుల దాడులు

- జెసిబి డోజర్లతో కూల్చివేతకు యత్నం
- కర్రలతో ఎదురు తిరిగిన గిరిజనులు
- పరిస్థితి ఉద్రిక్తం
- ములుగు జిల్లాలో ఘటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వారంతా ఇళ్ల స్థలాలు లేని ఆదివాసీ గిరిజనులు.. రోడ్డు పక్కన ఖాళీగా ఉన్న స్థలంలో గుడిసెలు వేసుకొని ఏడాది కాలంగా నివాసముంటూ.. ఆ కాలనీకి కొమురం భీమ్‌గా నామకరణం చేసుకున్నారు. అయితే, ఉన్నట్టుండి వారి గుడిసెలపై సోమవారం ఫారెస్టు అధికారులు దాడులు చేశారు. జెసిబిలు, డోజర్లతో గుడిసెలను కూల్చేస్తుండగా.. గిరిజనులు కర్రలతో ఎదురు తిరిగారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ ఘటన ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి..

రోహిరు ఫారెస్ట్ అటవీ శాఖ పరిధి చల్పాక వెళ్లేదారిలో ఆర్అండ్‌బి రోడ్డు పక్కన పదేళ్ల కిందట గొత్తికోయలు నివాసాలు ఏర్పాటు చేసుకొని కొంతకాలంపాటు జీవించారు. అనంతరం ఫారెస్ట్ అధికారుల దాడులతో గొత్తికోయలు గుడిసెలను ఖాళీ చేసి మరో ప్రాంతానికి వెళ్లిపోయారు. అయితే, ఇండ్ల స్థలాలు లేని గిరిజనులు కొందరు అక్కడ సంవత్సర కాలంగా గుడిసెలు వేసుకుని నివాసముంటున్నారు. ఆ గూడానికి కొమురం భీమ్ పేరు పెట్టుకున్నారు. ఎప్పటి నుంచి వారిని అక్కడి నుంచి పంపించాలని చూస్తున్న ఫారెస్టు అధికారులు సోమవారం జెసిబి డోజర్లతో వారి గూడెంపైకి దాడికి దిగారు. గుడిసెలను కూల్చేస్తుండగా గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఒక్కసారిగా కర్రలతో ఎదురుదాడికి దిగారు. కొంతమంది మహిళలు కారం పొడిని అధికారులపైకి చల్లారు. మరికొందరు వాహనాలను ధ్వంసం చేసేందుకు యత్నించారు. ఈ క్రమంలో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అటవీశాఖ అధికారులు పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. పోలీసులు అటు అధికారులకు, ఇటు గిరిజనులను సర్దిచెప్పారు. తమ గుడిసెలపై దాడిని ఆపకుంటే ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఇల్లు లేని నిరుపేద గిరిజనుల గుడిసెలపై ఫారెస్ట్ అధికారులు వాహనాలతో రావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న మంత్రి సీతక్క
గిరిజన నాయకుడు నీలాద్రి

గిరిజనుల పట్ల మంత్రి సీతక్క సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన గొత్తికోయలు అడవులను నరికి పోడు చేసుకుని పంటలు పండిస్తున్నారు.. అలాంటి వారిని అడవుల నుంచి పంపించకుండా ఓటు బ్యాంకు పెంచుకోవడానికి స్థానికత కల్పించి రేషన్ కార్డు, కుల, నివాస పత్రాలు, ఉద్యోగ భద్రత కల్పిస్తున్నారు. స్థానికులైన మేము కేవలం ఒకటి రెండు గుంటల స్థలంలో గుడిసెలు వేసుకొని జీవిస్తుంటే ఇలా దాడులు చేయించడం ఎంతవరకు సమంజసం. ఇప్పటికైనా మంత్రులు సీతక్క, కొండ సురేఖ స్పందించి గిరిజనులపై ఫారెస్ట్ అధికారుల దాడులు నిలిపివేయాలి. మాకు పక్కా ఇండ్లు మంజూరు చేయాలి.

ప్రాణాలతో బయటపడ్డాం

అటవీశాఖ నార్త్ రేంజ్ అధికారి అప్సర్ ఉన్నిస

ఎలాంటి అనుమతులూ లేకుండా అటవీ ప్రాంతంలో గుడిసెలు వేసుకొని ఉంటున్న ఆదివాసీ గిరిజనులకు కౌన్సెలింగ్ ఇచ్చి స్థలం ఖాళీ చేపించే ప్రయత్నం చేశాం. కానీ, వారు ఒక్కసారిగా మాపై కర్రలు, కారం, ఇతర ఆయుధాలతో ఎదురు తిరిగారు. మేము తీసుకెళ్లిన వాహనాలను ధ్వంసం చేసే ప్రయత్నం చేశారు. వాహనాల డ్రైవర్లకు గాయాలయ్యాయి. పరిస్థితి చేయి దాటిపోయింది. పోలీసులు అక్కడికి చేరుకోవడంతో వారి సహాయంతో మేము ప్రాణాలతో బయటపడ్డాం.

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే

- ప్రజాస్వామ్యస్ఫూర్తికి అనుగుణంగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలి
- కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఇచ్చిన హామీ మేరకు 42 శాతం బిసి రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ సర్కార్‌ను కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. దేశంలో జనగణనతో పాటు కులగణనను డిజిటల్ పద్ధతిలోనే నిర్వహించబోతున్నట్టు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జనగణనను 2027 మార్చి ఒకటో తేదీ నాటికి పూర్తవుతుందని చెప్పారు. జనగణన కోసం 34 లక్షల గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్ష మంది సిబ్బంది పనిచేస్తారని తెలిపారు.

ఈ ప్రక్రియ నూతన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బిసి రిజర్వేషన్లను ముందుగానే ప్రకటించి పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సరైన అవగాహనతో స్థానిక ఎన్నికల్లో పాల్గొనేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు. స్వతంత్రంగా పోటీ చేస్తామనీ, గ్రామీణ ప్రాంతాల్లో పెద్దఎత్తున యువతతో పోటీచేయిస్తామని ప్రకటించారు. ఫోన్‌ట్యాపింగ్, కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ ఎందుకు అడగట్లేదని రాష్ట్ర సర్కారును ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సరైన వాదనలు వినిపించాలని సూచించారు. నీటి పంపకాలు, వరద జలాలపై సమస్యలు వస్తే ఇరు రాష్ట్రాల సిఎంలు కూర్చొని చర్చించుకుని పరిష్కరించుకోవాలన్నారు. తెలంగాణ ప్రజల హక్కులను కాపాడే విషయంలో, రాష్ట్రానికి న్యాయం జరగేలా కేంద్ర జలశక్తి మంత్రికి ఉత్తరం రాయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ప్రతిదానికీ బిజెపిని విమర్శించడం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు అలవాటుగా మారిందని విమర్శించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికలు బిజెపి ఆఫీసులో తయారు చేస్తున్నారనే బిఆర్ఎస్ విమర్శలు వాస్తవ విరుద్ధమైనవని కొట్టిపడేశారు. మావోయిస్టుల హింస ద్వారా, తుపాకీగొట్టం ద్వారా సమాజంలో మార్పు రాదని స్పష్టం చేశారు. వారు ఆయుధాలు వదిలి ప్రజాస్వామ్యపద్ధతిలో కొట్లాడాలని సూచించారు.

అప్పటి రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలకు దరఖాస్తు చేయకుండా ఇప్పుడు తెలంగాణకు అన్యాయం జరిగిందని ప్రచారం చేయడం తగదన్నారు. ఈఎస్ఐ ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని, సనత్‌నగర్ ఇఎస్ఐకి ఉత్తమ ఆస్పత్రి అవార్డు వచ్చిందని గుర్తుచేశారు. ఆ ఆస్పత్రికి గాంధీ కంటే ఎక్కువ ఓపీ పేషంట్లు వస్తున్నారని తెలిపారు.

అశోక్‌నగర్‌లో ఎఆర్‌కె రిఫ్లెక్షన్ ఐఎఎస్ ఏర్పాటు

ప్రజాశక్తి - హైదరాబాద్

యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ శిక్షణ సంస్థల్లో ఒకటైన ఎఆర్‌కె రిఫ్లెక్షన్స్ ఐఎఎస్ అకాడమీ సోమవారం హైదరాబాద్‌లోని అశోక్ నగర్‌లో తమ నూతన కేంద్రాన్ని ప్రారంభించింది. ఫలితాల ఆధారిత శిక్షణ, వ్యూహాత్మక మార్గదర్శకత్వం, విద్యా నైపుణ్యం ద్వారా ఆశావహులకు మెరుగైన శిక్షణ అందించే లక్ష్యంతో దీన్ని అందుబాటులోకి తెచ్చామని ఆ సంస్థ పేర్కొంది. ఈ ప్రారంభోత్సవానికి ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ హాజరయ్యారు. "ఎఆర్‌కె కొత్త కేంద్రంతో మేము మౌలిక సదుపాయాలను మాత్రమే విస్తరించటం కాదు. మా వద్దకు వచ్చే ప్రతి ఆశావాహునికి మేము అందుబాటులో ఉంటూనే అవకాశం, ఉద్దేశ్యాన్ని విస్తరిస్తున్నాము" అని ఎఆర్‌కె గ్రూప్ సిఎండి జి రామ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ మిశ్రా, ఎఆర్‌కె రిఫ్లెక్షన్స్ ఐఎఎస్ డైరెక్టర్ వివేకనంద తదితరులు హాజరయ్యారు.

కథక్ నాట్య గురువు మంగళాభట్ ఇకలేరు

ప్రజాశక్తి కల్చరల్

ప్రఖ్యాత కథక్ నాట్యగురు మంగళాభట్ (62) సోమ వారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ సోమవారం పరిస్తితి విషమించి మతి చెందారు. కథక్ నాట్యగురు రాఘవరాజ్ భట్ సతీమణి మంగళాభట్ విఖ్యాత కళాబ్రహ్మ గోపాల్ రాజ్ భట్ కోడలు. ఆకతి కథక్ కళాకేంద్రం పేరుతో గత 35 ఏళ్లుగా హైదరాబాద్ లో ఎందరో శిష్యులను కథక్ నాట్యంలో తీర్చిదిద్దారు. ఆమె భర్త రాఘవరాజ్ భట్ ప్రభుత్వ సంగీత నత్య కళాశాలలో లెక్చరర్ గా సేవలు అందిస్తున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా కేంద్ర సంగీత నాటక అకాడమి పురస్కారం స్వీకరించారు. మంగళవారం జూబ్లీహిల్స్ మహా ప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు మంగళా భట్ మతి పట్ల సాంస్కృతిక పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు సంతాపం తెలిపారు.

విమానానికి బాంబు బెదిరింపు మెయిల్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

విమానాన్ని పేల్చేస్తామని హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ అధికారులకు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. లుఫ్తాన్సా ఎల్‌హెచ్ 752 విమానాన్ని లక్ష్యంగా చేసుకున్న బాంబు బెదిరింపు ఈ-మెయిల్ విషయంపై హైదరాబాద్ విమానాశ్రయ అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. బాంబు బెదిరింపు అంచనా కమిటీ ఏర్పాటు చేశారు. ఎస్ఓపి ప్రకారం అన్ని చర్యలూ తీసుకున్నారు. విమానాశ్రయ భద్రత దృష్ట్యా, ఆ విమానాన్ని మళ్లీ మూల కేంద్రానికి లేదా సమీపంలోని అనుకూలమైన విమానాశ్రయానికి మళ్లించాల్సిందిగా ఎయిర్‌లైన్‌కు కమిటీ సలహా ఇచ్చింది.

పాఠశాలకు తాళం వేసిన కాంట్రాక్టర్

స్కూల్ ఎదుట పెట్రోల్ డబ్బాతో బైటాయించిన కాంట్రాక్టర్

- బిల్లులు చెల్లించాలని డిమాండ్
- గేట్ ఎదుట పెట్రోల్ డబ్బాతో బైటాయింపు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పాఠశాల మరమ్మతులకు దాదాపు రూ.40 లక్షలు ఖర్చు చేసినా ఇంతవరకు బిల్లు రాలేదని ఓ కాంట్రాక్టర్ పాఠశాలకు తాళం వేశాడు. ఈ ఘటన నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం రాజుర గ్రామంలో జరిగింది. బాధితుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్ఎంసి చైర్మన్‌గా ఉన్న గడ్డం శ్రీనివాస్ దాదాపు రూ.40 లక్షలు ఖర్చు చేసి డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, బాత్‌రూమ్, ఫ్యాన్లు, ఎల్ఇడి లైట్లు ఏర్పాటు చేశాడు. ఇప్పటి వరకు బిల్లు రాకపోవడంతో సోమవారం ఉదయం పాఠశాలకు తాళం వేసి గేట్ ఎదుట పెట్రోల్ డబ్బాతో బైటాయించాడు. ఉపాధ్యాయులు, విద్యార్థులు బయటే వేచి ఉన్నారు. బిల్లులు చెల్లించే వరకు తాళం తీసేది లేదని కాంట్రాక్టర్ భీష్మించుకు కూర్చున్నాడు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట అని పేరు మార్చి పాత బిల్లులు ఇవ్వడానికి ఇబ్బందులకు గురి చేస్తోందని బాధితుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎద్దులు, ట్రాక్టర్ అమ్మినా బాకీలు ముట్టలేదని, గ్రామంలో ఉండలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అప్పుల వారు వేధిస్తున్నారని తెలిపాడు. పాఠశాల ఎదుట పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేయగా.. పోలీసులు శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్నారు. పాఠశాల తాళం తెరిచారు. ఈయనతోపాటు మరో కాంట్రాక్టర్ గణేష్ కూడా పాఠశాల అభివృద్ధికి డబ్బులు ఖర్చు చేశానని, ఇప్పటివరకు బిల్లులు రాలేదని తెలిపాడు. సంబంధిత ఎఇ ఎంబిలు ఇవ్వలేదని, ఇప్పటికైనా తమకు డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని జిల్లా అధికారులను కోరారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన కాంట్రాక్టర్ శ్రీనివాస్‌కు వెంటనే రూ.40 లక్షల బిల్లు చెల్లించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తూ ఆయనకు మద్దతు తెలిపారు. బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు పుప్పాల గజేందర్‌తోపాటు పలువురు గ్రామస్తులు మద్దతుగా పాఠశాల గేట్ ఎదుట ఆందోళన చేపట్టారు.

పనులను బహిష్కరించిన కార్యదర్శులు

- ట్రాక్టర్ తాళాలు ఎంపిడిఒకు అందజేత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కార్యదర్శులు సోమవారం గ్రామాల్లో ఆర్థికపరమైన పనులను బహిష్కరించారు. ట్రాక్టర్ తాళాలను ఎంపిడిఒకు అందజేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్పంచుల పదవీకాలం ముగిసినప్పటి నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు తెలిపారు. ఫిబ్రవరి 2024 నుంచి ఇప్పటివరకు అప్పులు చేసి గ్రామపంచాయతీ అభివృద్ధికి ఖర్చు చేశామని తెలిపారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల చేయడం లేదన్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల, ఇంతకుమించి నిధులు ఖర్చు చేయడం తమ వల్ల కావడం లేదన్నారు. అందుకే విధులను బహిష్కరిస్తూ, ట్రాక్టర్ తాళాలను ఎంపీడీవోకు అందజేసినట్టు చెప్పారు. తమ సమస్యలను పరిష్కారించాలని కోరారు.

ద్వానా శాస్త్రి రచనలు తెలుగు భాషను సుసంపన్నం చేశాయి

ప్రజాశక్తి - కల్చరల్

ద్వానా శాస్త్రి సివిల్ సర్వీస్ పరీక్షలకు హాజరు అయ్యే వారికి బోధకుడుగా ప్రముఖ దిన పత్రికలో తెలుగు సాహిత్యంపై అవగాహన కలిగించే కాలమిస్ట్‌గా చేసిన భాషా సేవ చిరస్మరణీయమని రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె వి రమణ కొనియాడారు. ఆయన రచనలు తెలుగు భాష ను సుసంపన్నం చేశాయి అని వివరించారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదికపై కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ గాన సభ సంయుక్త నిర్వహణలో డాక్టర్ ద్వానా శాస్త్రి 78వ జయంతి సందర్భంగా ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశంకు కిన్నెర ద్వానా శాస్త్రి స్మారక పురస్కార ప్రదానం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ కెవి రమణ పురస్కార ప్రదానం చేసి మాట్లాడారు. సునిశిత పరిశీలన నిరంతరం అధ్యయనంతో ద్వానా శాస్త్రి తెలుగు సాహిత్యంలో ప్రత్యేక గుర్తింపు పొందారు అని చెప్పారు. వోలేటి పార్వతీశం నేడు ప్రతి సాహిత్య సాంస్కృతిక వేదికపై అనివార్య అతిథి అన్నారు. ఆయన తన భాషా పటిమ విషయ పరిజ్ఞానంతో సభను సాహితీ పరిమళాలతో రంజింప చేస్తారని అభినందించారు. అధ్యక్షత వహించిన ప్రముఖ జర్నలిస్ట్ జి వల్లీశ్వర్ మాట్లాడుతూ ద్వానా శాస్త్రి, వోలేటి పార్వతీశం ఇరువురూ సాహితీ దిగ్గండులని సారూప్యం గా చెప్పారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి కిన్నెర కార్యదర్శి రఘురాం తమకు ద్వానా శాస్త్రితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన సాహిత్యం వల్లే వ్యక్తిత్వం ఉన్నతం అని చెప్పారు. నేటి నిజం పత్రిక సంపాదకుడు బైస దేవ దాసు రచయిత్రి శైలజ మిత్ర తదితరులు పాల్గొనగా ద్వానా శాస్త్రి కుమారుడు శశికాంత్ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు.

కాంగ్రెస్‌లో 'స్థానిక' దుమారం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో: స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం పాలేరు నియోజకవర్గ కార్యకర్తల మీటింగ్‌లో ఇచ్చిన ఓ స్టేట్‌మెంట్ కాంగ్రెస్ పార్టీలో దుమారం రేపుతోంది. మరో 15 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని... ఆ పార్టీ క్యాడర్‌ను అప్రమత్తం చేస్తూ ఆయన మాట్లాడారు. ఎన్నికల తేదీలను తెలపడంతో పాటు పంచాయతీ ఎన్నికల కంటే ముందు పరిషత్ ఎన్నికలు జరగొచ్చని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో పాత, కొత్త నాయకత్వం సమన్వయంతో వ్యవహరించాల న్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సోమవారం జరిగే మంత్రుల సమావేశంలో దీనిపై స్పష్టత రావచ్చని ఓ మాటగా చెప్పారు. కాబట్టి ప్రభుత్వ పథకాలను వేగవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఆ పథకాలను లబ్ధిదారులుసక్రమంగా సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఆయన మాటలపై పొంగులేటి వ్యతిరేకవర్గీయులు ఆగ్రహంతో ఉన్నారు. స్టేట్‌మెంట్‌పై సోషల్‌మీడియాలో ముందుగా లీక్‌లు ఇచ్చి రాద్ధాంతం చేయగా,... ఇదేదో పార్టీ వ్యతిరేక ప్రకటనగా చిత్రీకరించే ప్రయత్నం ఎలా చేస్తారని మంత్రి పొంగులేటి గ్రూప్ మండిపడుతోంది.

కాంగ్రెస్ వర్సెస్ కాంగ్రెస్

ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలో అనేక చోట్ల కాంగ్రెస్ వర్సెస్ కాంగ్రెస్ అనే రీతిలో చాపకింద నీరులా ఉన్న విభేదాలు ఆ పార్టీలో పలు సందర్భాల్లో బయటకొస్తున్నాయి. ముఖ్యంగా పాత, కొత్త కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల పట్ల ఈ వ్యతిరేకత ఎక్కువగా కనిపిస్తోందనే చర్చ ఉంది.

వ్యతిరేకుల ప్రచారంపై పొంగులేటి గ్రూప్ సీరియస్

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మంత్రిపై సీరియస్ అయినట్టుగా కొన్ని మీడియాల్లో వస్తున్నవార్తలను పొంగులేటి అనుచరులు ఖండిస్తున్నారు. శ్రేణులను అప్రమత్తం చేసేందుకు మంత్రి మాట్లాడిన మాటలను భూతద్దంలో పెట్టి చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తప్పు చేయలేదు.. తలదించుకోను

- తెలంగాణ ప్రతిష్టను పెంచాను
- ఫార్ములా ఈ రేస్‌పై ప్రజలు ముందు చర్చ జరగాలి
- పైసా అవినీతి లేని కేసులో ఎసిబితో విచారణ దద్దమ్మ రాజకీయమే : కెటిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తాను తప్పు చేయలేదనీ, తలదించుకునే ప్రసక్తే లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రతిష్టను ఆకాశమంతపైకి ఎత్తుకు తీసుకుపోయే పని చేశానని తెలిపారు. ఫార్ములా ఈ రేస్‌కు సంబంధించి రాష్ట్రంలోని నాలుగు కోట్ల మంది ప్రజల ముందు చర్చిద్దామంటే సిఎం రేవంత్ రెడ్డి పారిపోయారని ఎద్దేవా చేశారు. నాలుగు గోడల మధ్య జరగాల్సిన చర్చ కాదని చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ కేసులో ఎసిబి విచారణకు వెళ్లే ముందు, విచారణ తర్వాత తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో ఏ రాజకీయ నాయకుడు సాహసించని లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధమని తానంటే రావడానికి రేవంత్ రెడ్డికి ధైర్యం లేదని ఎద్దేవా చేశారు.

అవినీతి ఎక్కడుంది?

మొదటి సంవత్సరం ఫార్ములా రేసు విజయవంతం కావడంతో రెండో సంవత్సరం కూడా ఎలాగైనా హైదరాబాద్‌లోనే నిర్వహించాలని బిఆర్ఎస్ ప్రభుత్వం విధానపర నిర్ణయం తీసుకుందని కెటిఆర్ తెలిపారు. అందులో భాగంగానే, నిర్వహణ సంస్థ బ్యాంకు ఖాతాకు డబ్బులు పంపించిన విషయాన్ని ఎసిబి అధికారులకు వివరించానని చెప్పారు. ఇందులో అవినీతి ఎక్కడ ఉందని తాను అధికారులను ప్రశ్నిస్తే వారి దగ్గరి నుంచి ఎలాంటి సమాధానం రాలేదన్నారు. అసలు అవినీతే జరగని కేసులో ఏసీబీతో విచారణ చేయించడాన్ని తన 26 సంవత్సరాల కెరీర్‌లో చూడనే లేదని మాజీ ఐపీఎస్ అధికారి ప్రవీణ్ కుమార్ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా కెటిఆర్ ప్రస్తావించారు. చిట్టినాయుడు రాసిచ్చిన పనికిమాలిన ప్రశ్నలనే పొద్దుటి నుంచి అటుతిప్పి ఇటు తిప్పి ఎసిబి అధికారులు అడిగారని తెలిపారు. అవసరమైతే తెలంగాణ కోసం మరోసారి జైలుకు వెళ్లడానికి కూడా సిద్ధమని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ఉడుత ఊపులకు భయపడేవారు ఎవరూ బిఆర్ఎస్‌లో లేరని కొట్టిపారేశారు.

రూ.50 లక్షల డబ్బుల బ్యాగుతో తప్పుడు పని చేసి అడ్డంగా దొరికి నెల రోజులు రేవంత్ రెడ్డి జైల్లో ఉన్నారని గుర్తుచేశారు. తమను కూడా ఏదో ఒక కేసులో ఇరికించి జైలుకు పంపాలన్న శాడిస్ట్ ఆలోచనతో ఉన్నారని కెటిఆర్ తెలిపారు. అందులో భాగంగానే కెసిఆర్‌ను, మాజీ మంత్రి హరీశ్ రావును కాళేశ్వరం కమిషన్ ముందుకు, తనను ఎసిబి విచారణకు పిలుస్తున్నాడని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దమ్ము లేక దద్దమ్మ రాజకీయాలతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై కేసును పట్టించుకోవాల్సిన అవసరం లేదనీ, తనను జైల్లో పెట్టి పైశాచికానందం పొందడం తప్ప ఏమీ చేయలేరన్నారు.

పద్ధతి మార్చుకోకుంటే జనం చేతిలో దెబ్బలే

- డాక్టర్ బల్మూరి వెంకట్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పద్ధతి మార్చుకోకుంటే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ప్రజల చేతిలో దెబ్బలు తప్పవని టిపిసిసి ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ హెచ్చరించారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కెటిఆర్, ఆయన కుటుంబం చేసిన తప్పులకు ఇప్పటికే జనం తన్నితరిమేశారని తెలిపారు. కాంగ్రెస్ కక్షసాధింపు చర్యలతో పని చేస్తే కెటిఆర్ ఇప్పటికే జైల్లో ఉండేవారని తెలిపారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడిందని విమర్శించారు. కెటిఆర్ చేసిన తప్పులకే జైలుకెళ్లాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

కాంగ్రెస్‌ది దుష్ప్రచారం

- ఫార్ములా ఈ కార్ రేస్‌తో ఇనుమడించిన ప్రతిష్ట
- మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఫార్ములా ఈ కార్ రేస్ విషయంలో కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తున్నదని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రూ.40 కోట్లు ఎటూ పోలేదనీ, భద్రంగా ఉన్నాయని తెలిపారు. ఆ డబ్బులు వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కసారి అడగలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే ఆ డబ్బులను వెనక్కి రప్పించాలని డిమాండ్ చేశారు.

హైటెక్స్‌లో 27 నుంచి ఐటిటెక్స్2025

- ప్రారంభించనున్న మంత్రి శ్రీధర్ బాబు

ప్రజాశక్తి - హైదరాబాద్

జూన్ 27 నుంచి 29 వరకు హైటెక్స్‌లో ఐటిటెక్స్ 2025ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టాప్సీ) అధ్యక్షులు సురేష్ కుమార్ సింఘాల్ తెలిపారు. సోమవారం ఇక్కడి ఎఫ్‌టాప్సీ కార్యాలయంలో సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఎక్స్‌పో (ఐటిటెక్స్ 2025) రెండవ ఎడిషన్‌ను రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు ప్రారంభించనున్నారని తెలిపారు. సాంకేతికతను ప్రోత్సహించడం ద్వారా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, ఆత్మనిర్భర్ భారత్ దిశగా అడుగులు వేయడమే ఈ ఎక్స్‌పో ముఖ్య లక్ష్యమన్నారు. ముఖ్యంగా మొబిలిటీ, రిన్యూవబుల్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, స్మార్ట్ టెక్నాలజీ, ప్యాకేజింగ్, కోల్డ్ స్టోరేజ్, మెషీన్ టూల్స్, ఆటోమేషన్ టెక్నాలజీస్‌కు చెందిన 110పైగా ప్రదర్శన స్టాళ్లను ఇక్కడ ఏర్పాటు చేయనున్నారన్నారు. 15,000 మందికి పైగా సందర్శకులు రానున్నట్లు ఆయన అంచనా వేశారు.